## కూటమి సర్కార్ ను నమ్మి మోసపోయిన
# యువతకు అండగా ఉంటాం

-మాజీ ఎమ్మెల్యే గణేష్



**నర్సీపట్నం, పెన్ పవర్ ( మార్చి 10) :**గత ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ యువత కూటమి నేతల హామీలను నమ్మి మోసపోయారని, వారికి అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12వ తారీఖున యువత పోరు పేరిట కూటమి సర్కారుపై జిల్లాల వారీగా నిరసన కార్యక్రమాలకు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పెదబొడ్డేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమాశంకర్ గణేష్ గోడపత్రికను విడుదల చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ మరియు నాలుగు మండలాల ముఖ్య నాయకులతో గణేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ చంద్రబాబు సర్కార్ అమలు కాని హామీలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అలాగే నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు వంటి హామీలను నమ్మి యువత దారుణంగా మోసపోయారన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందక కాలేజీల నుండి తల్లిదండ్రులపై ఫీజుల కోసం ఒత్తిడి పెరుగుతుందన్నారు. మాటలతో కాలయాపన చేస్తూ ఒక సంవత్సరం అమ్మఒడి పథకాన్ని కూడా ఎగ్గొట్టారని విమర్శించారు. వీరందరికీ అండగా నిలబడాలని జగనన్న నిర్ణయించారని, దానికి సంబంధించిన గోడ పత్రికను ఈరోజు విడుదల చేశామన్నారు. ఈనెల 12న జిల్లా కలెక్టరేట్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నాయకులతో కలిసి కలెక్టర్కు వినతిపత్రం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నియోజకవర్గంలో నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కదలి రావాలని గణేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, ఎంపిపి సుర్ల రాజేశ్వరి, గొలుగొండ జడ్పీటిసి సుర్ల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేంగడ పంచాయతీకి సచివాలయ కార్యాలయం మంజూరు చేయాలంటూ ఎం.పీ.డీవోకి వినత పత్రం అందించిన జడ్పీ టిసి దీసరి గంగరాజు.



**అనంతగిరి పెన్ పవర్ మార్చి 10.** వేంగడ పంచాయతీ కేంద్రంలో సచివాలయ కార్యాలయం మంజూరు చేయాలంటూ వెంగడ పంచాయతీ పరిదిలో గల ప్రజా ప్రతినిధులు చుట్టు పక్కల గ్రామస్తులు ఆద్వర్యంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.వి.వి. కుమార్ కు వినతి పత్రం అందించడం జరిగిందని అనంత గిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు అన్నారు. ఆయన పత్రిక విలేకర్ల సమక్షంలో సోమవారం మాట్లాడారు అనంతగిరి మండలంలో 24 పంచాయితీలు వున్నాయని, 24 పంచాయతీలకు గాను 21సచివాలయాలు మాత్రమే షెంక్షన్ చేశారు. మారుమూల పంచాయితీ అయిన వేంగడ పంచాయితీకి సచివాలయం కేటాయించకుండా, పైనంపాడు పంచాయితీలో విలీనం చేయడం వలన, 12 నుండి 16 కిలోమీటర్ల దూరంలో గల పైనంపాడు పంచాయతీ కేంద్రం చేరుకోవాలంటే ఇబ్బందులకు గురవుతున్నారని, వేంగడ పంచాయతీ వాసులు సచివాలయం సేవాలు పూర్తి స్థాయిలో పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,
వేంగడ పంచాయతీలో రెండు వేల ఐదు వందల మంది జనాభా కలిగి ఉన్నారని, వెంగడ పంచాయతీ కేంద్రంలో సచివాలయం కార్యాలయం మంజూరు చేయాలంటూ మండల అధికారి వారికి వినతి పత్రం అందించడం జరిగగిందన్నారు. ఈ కార్యక్రమం లో వేంగడ మాజీ సర్పంచ్ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు సివేరి కొండలరావు,
ఎస్. బుట్టన్న, వేంగడ సూపర్ సర్పంచ్ ఎమ్. గోవింద్, వేంగడ వైస్ సర్పంచ్ పెసా కమిటీ సభ్యులు
మజ్జి, రామన్న, సివేరి, కళ్యాణ్, పాంగి భీమన్న, మజ్జి మాణిక్, గోమంగి కొనోడి, సింహాద్రి, అప్పలనాయుడు,
వార్డు మెంబర్స్
తదితరులు పాల్గొన్నారు.

## ఇన్విజిలేటర్ గా వెళ్ళి విగత జీవిగా

ఎం.పీ.పీ పాఠశాల ఉపాధ్యాయుడు డి మాధవ రావు



**భీమిలి, పెన్ పవర్, మార్చి 10** :భీమిలి మండలం రేఖ వాణి పాలెం ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డి మాధవరావు(55) ఇంటర్మీడియట్ పరీక్షలు నే పథ్యంలో ఆయనను ప్రభుత్వజూనియర్ కళా శాలకు ఇన్విజిలేటర్ గా నియమించారు ఈ క్ర మంలో ఆయన సోమవారం ఉదయం 8 గంట లకు ఇంటర్మీడియట్ పరీక్షల ఇన్విజిలేటర్ కు వెళ్లారు అక్కడ ఆయనకు ఒక్కసారిగా గుండె పోటు వచ్చి కింద పడ్డారు. హుటాహుటిన సం బంధిత సిబ్బంది స్పందించి అంబులెన్స్ లో ఆ యనను ఎన్నారై ఆసుపత్రికి తరలించారు, చికి త్స పొందుతూ కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఆ యన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# బీసీఎస్ఆర్ కింద వసతి గృహాలకు యుబీఐ ఫర్నిచర్ వితరణ..





● జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 10 :** పార్వతీపురంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో వినియోగార్థం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఫర్నిచరును అందజేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కార్పొరేట్ సామాజిక భాద్యత ( సీఎస్ఆర్ ) కింద లక్ష రూపాయలు విలువైన 4 బీరువాలు, 4 టేబుళ్ళు, 4 విజిటింగ్ చైర్స్, 20 నీల్ కమల్ కుర్చీలను విరాళంగా అందించినట్లు చెప్పారు. యుబీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఫర్నిచర్ వితరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యాన జరిగింది. ఈ సందర్భంగా యుబీఐ శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం అధికారులు ఫర్నిచర్ ను కలెక్టర్ కు అందజేశారు. వసతి గృహాలకు ఫర్నిచర్ ను అందజేయడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

# రోగుల చెంతకే ఎక్స్ రే మిషన్

● రూ. 30 లక్షల విలువైన ఎక్స్ రే మిషన్ ప్రారంభం
● జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 10 :**గిరిజన ప్రాంతాల్లోని క్షయవ్యాధి రోగుల చెంతకే సంచార ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా విరాళంగా అందించిన సంచార ఎక్స్ రే మిషన్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో క్షయవ్యాధి గ్రస్తులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. అటువంటి వారందరూ ఇకపై ఎక్స్ రే కొరకు పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రికి రావలసిన అవసరం లేదని, ఈ మిషన్ ద్వారా రోగుల ఇంటి వద్దనే ఎక్స్ రే తీసుకునే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. శరీరంలోని ఏ భాగాన్ని అయిన ఎక్స్ రే తీసుకోవచ్చని, దీంతో రోగులకు సేవలు మరింత సులభతరం అవుతుందని అన్నారు. రూ.30 లక్షల విలువ గల ఈ యూనిట్ ను షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా కమాండర్ వై.ఫణీంద్ర విరాళంగా అందించారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఆయనకు అభినందనలు కలెక్టర్ తెలిపారు.

## పివి టీజీలకు జన్ మాన్ ఇల్లులకు పది లక్షలు కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్

● పంది ధూర్లు గ్రామానికి రహదారి,పై అటవీ అధికారుల ఆంక్షలు ఎత్తివేయాలి
● అటవీ హక్కుల పట్టాలు, మంచినీళ్లు,రహదారి,మౌలిక సౌకర్యం కల్పించాలి
● అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి డిమాండ్



**పాడేరు,పెన్ పవర్ మర్చి 10.**అల్లూరి జిల్లా రాష్ట్రంలో సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పాచిపెంట అప్పల నరస పాడేరు మండలం మోదపల్లి పంచాయతీ అలాగే వంటల మామిడి పంచాయతీ గ్రామంలో పర్యటించరు పంది దూర్లు గ్రామంలో గ్రామ ప్రజలతో ర్యాలీ నిర్వహించి వారి సమస్యలను తెలుసు కున్నారు అనంతరం ఆ గ్రామ సమావేశంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలు కావస్తున్న ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఈ గ్రామంలో చేపట్టలేదని తెలియజేశారు.పి.వి.టి.జి
గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకున్న ఆ గ్రామంలో తక్షణమే రహదారి సౌకర్యం కల్పించాలని,మంచినీటి కోసం అమ్మవారు పాదాలు బ్రిడ్జి వద్ద వారు వెళుతున్నారని నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న జన్ మాన్ ఇళ్లకు రెండు లక్షల 39000 చెల్లిస్తున్నారు. ఈ సొమ్ము వారికి ఏ విధంగా సరిపోదు. ఆదిమ జాతికి చెందిన గిరిజనులు పట్టణాలలో ఉండరు.వాళ్లు మారుమూల ప్రదేశాల్లో రోడ్డు లేని ప్రదేశాల్లో ఉంటారు వారికి ఇస్తున్న రెండు లక్షల 39 వేలు ఇల్లు కట్టే సామాగ్రికే సరిపోదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇసుక రేటు భారీగా పెరిగింది.ఐరన్ రేటు పెరిగింది.సిమెంట్ బస్తా రేటు పెరిగింది ఈ రేట్లతో ప్రభుత్వం ఇస్తున్న 18/20 అడుగుల ఇల్లు పూర్తి కావాలంటే కనీసం10 లక్షలైనా ఖర్చవుతుంది ఒక ఇల్లుకి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు చాలామందికి అటవీ హక్కుల పట్టాలు లేవని.నూతన నూతనంగా పెళ్లయిన వారికి రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని, పివిటిజిలకు వైసిపి హయాంలో అంత్యోదయ కార్డులను రద్దు చేసింది ఫ్రీ బియ్యం పేరుతో ఆ అంత్యోదయ కార్డులు పూసే తరం మానేసింది.అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు తక్షణమే ఇవ్వాలని తెలియజేశారు,దీనిపై ఈ నెల 12వ తారీఖున చలో వంటల మామిడి సచివాలయం నిర్వహిస్తున్నామని,అక్కడితో ఆ సమస్య పరిష్కారం కాకపోతే చలో ఎమ్ఆర్ఓ ఆఫీస్,కార్యక్రమం చేపడతామని,అక్కడ సమస్య పరిష్కారం చేయకపోతే చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తామని తెలియజేశారు. ప్రస్తుతానికి మీకున్న సమస్యలు, వ్యక్తిగత సమస్యలు వ్యక్తిగతంగా దరఖాస్తులు రాసుకుని బుధవారం నాడు జరిగే వంటల మామిడి సచివాలయం కి రావాలని వారందరికీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పాలికి లక్కు,జిల్లా కమిటీ సభ్యులు వంతల దాసు పాడేరు మండల కార్యదర్శి ఎం సుందర్రావు ,జిల్లా నాయకులు గ్రామస్తులు నాగేశ్వరరావు,చిన్నారావ్ చిన్నయ్య,బాబురావు మహిళలు విజయ కమల పాల్గొన్నారు.

## విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకై సీ.జేకు విజ్ఞప్తి.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 10.** :విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయా లని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర స త్యనారాయణ నాయకత్వంలోని ప్రతినిధి బృం దం సోమవారం విజయవాడలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.విశాఖప ట్నంలో హైకోర్టు బెంచ్,క్యాట్,జిల్లా కోర్టు ఆవర ణలో గత 10నెలలుగా మూతపడ్డ క్యాంటీన్ తెరవాలని, కొత్త కోర్టు బిల్డింగుల్లో ఎయిర్ కండి షన్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. చీఫ్ జస్టిస్ ఠాకూర్ ఆయా డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనా రాయణ తెలిపారు.హైకోర్టు ప్రధాన న్యాయమూ ర్తిని విజయవాడలో కలిసిన వారిలో విశాఖప ట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర స త్యనారాయణ,కార్యదర్శి నరేష్ కుమార్, ఉపా ధ్యక్షులు ఇమంది శ్రీనివాసరావు, కోశాధికారి అశోక్ కుమార్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఉద్యమంపై పోలీసుల నిర్బంధం తగదు-సిఐటియు




**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 10) :**అంగన్‌వాడిల పోరాటంపై పోలీసు నిర్బంధాన్ని ఖండిస్తూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం నర్సీపట్నంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు) ఆధ్వర్యంలో %చీ=% స్టేడియం నుండి ఆర్డీఓ కార్యాలయంకు ర్యాలీగా వచ్చి అందోళన చేయడం జరిగింది. ఆర్డీవో కార్యాలయం గేటు ముందు కొద్దిసేపు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ గత సమ్మె కాలంలో అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజయవాడ వెలుతున్న అంగన్‌వాడీల పై ప్రభుత్వం పోలీసులతో ఇళ్ళలోను, రోడ్లపై నిర్బందించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రదానమైన వేతన సమస్యను పరిష్కరించకుండా వయసు రెండేళ్ళు పెంచి, గతంలో అంగీకరించని సరైన విదానం లేని గ్రాడ్యూటీని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం అంగన్‌వాడీలను మోసగించడమే అన్నారు. అలాగే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్స్‌గా చేస్తామన్న హామీ నేటికీ అమలు కాలేదన్నారు. గౌరవ వేతనం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులను కారణం చూపి కనీసం ఒంటరీ మహిళలకు, వికలాంగులు అయిన కుటుంబ సభ్యులకు పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. అలాగే రేషన్ కార్డులు తొలగించడంతో అంగన్‌వాడీలు ఆరోగ్యశ్రీ పథకానికి నోచుకొలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, గొలుగొండ ప్రాజెక్టు నాయకులు వి.సామ్రాజ్యం, పి.వరలక్ష్మి, ఆర్.కృష్ణవేణి, రమణమ్మ, హైమా, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఫార్మసిటీలో ముగిసిన 54వ జాతీయ భద్రత దినోత్సవాలు.









**పరవాడ ( పెన్ పవర్) మార్చ్ 10:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో ఉన్న విశాఖ ఫార్మసిటీ(సిఈటిపి) నిర్వహిస్తున్న 54వ జాతీయ భద్రత దినోత్సవాలు సోమవారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి విజేతలందరికీ బహుమతులను ప్రధానం చేశారు. జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫార్మాసిటీలో వివిధ పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ విధులను సక్రమంగా నిర్వహిస్తూ భద్రతా ప్రమాణాలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ మాట్లాడుతూ యాజమాన్యం ప్రతి ఒక్కరికి భద్రతపై అవగాహన కల్పించి విధులకు పంపించాలని ముఖ్యంగా కాంట్రాక్టు ఉద్యోగులు ఎక్కువగా ప్రమాదాలకు గురి అవుతున్నారు కావున వారికి అన్ని విధాల శిక్షణ ఇవ్వాలని కోరారు. అదే కార్యక్రమంలో పాల్గొన్న డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వెంకట రమణ మాట్లాడుతూ మన వ్యక్తిగత ఉపకరణాలకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో అంతకంటే ఎక్కువగా మనము విలువ కట్టలేని మన అవయవాలను జాగ్రత్తగా చూసుకుంటూ ఎలాంటి ప్రమాదాల గురి కాకుండా తప్పనిసరిగా భద్రత కవచాలను ధరించి విధులు నిర్వహించాలని కోరారు. అనంతరం విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పిపి లాల్ కృష్ణ మాట్లాడుతూ యాజమాన్యం అన్ని విధాలుగా ఉద్యోగులకు శిక్షణ ఇస్తూ ఎక్కడ కూడా రాజీ పడకుండా భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని ఉద్యోగులందరి కృషి వల్ల ఈ మధ్యన సిఐఐ వారు నిర్వహించిన ఆడిట్లో కంపెనీ బ్రాంజ్ మెడల్ సాధించిందని అందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ క్రెడిట్ అంతా ఉద్యోగులదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థకు చెందిన అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొని ప్రసంగించారు. అలాగే ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విద్యుత్ భారాన్నిప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి- పాంగి ధనుంజయ్



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 11:-**చింతపల్లి మండల కేంద్రంలోపార్టీరాష్ట్రకమిటీ పిలుపుమేరకుప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపాలని చూస్తుందని ఇది ప్రజలు సహించేది కాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ మండిపడ్డారు.సోమవారం విద్యుత్ బిల్లులను దహనం చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల పేరుతో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సుమారు 8 వేలకోట్లకు పైగా ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపెందుకు సిద్ధపడిందని ఇది ప్రజలకు మోసం చేయడం కాదు అని ప్రశ్నించారు.అనేక వాగ్దానాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన కూటమి నాయకులు ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వచ్చే నెల నుండి విద్యుత్ చార్జీలను పెంచబోతున్నారని ఈ విధానం సామాన్య ప్రజల నడ్డి వీరచాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీల పేరుతో , వ్యాపార, వాణిజ్య రంగాలతో పాటు సామాన్య ప్రజలపై కూడా అధిక విద్యుత్ భారాన్ని మోపే చర్యలు చేపడుతుందని ఈ విధానానికి సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన కూటమి నాయకులు ఇప్పుడు గత ప్రభుత్వం తీరులోనే పాలనను కొనసాగిస్తున్నదని విమర్శించారు. అంతేకాకుండా అవే ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అమలు చేస్తున్నారు తప్ప, ప్రజలకు మేలు చేసే విధానాలు లేవని విమర్శించారు. అందుకోసం నూతన విద్యుత్ విధానాన్ని అమలు చేయకూడదని, విద్యుత్ భారాన్ని సామాన్య ప్రజలపై మోపాల్ ని చూస్తే కూటమి ప్రభుత్వం ప్రజల వ్యతిరేకతను చూడక తప్పదని అన్నారు. అందుకోసం తక్షణమే ఈ నిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని లేదంటేరాష్ట్రవ్యాప్తంగా రాబోయే రోజుల్లో విద్యుత్ బారాలపై వ్యతిరేకంగా ఉద్రతమైన పోరాటాలు జరుగుతాయనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి ,మజ్జి రాంబాబు, నాగేంద్ర విద్యుత్ వినియోగదారులుపాల్గొన్నారు.

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి,

- వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ
- బాధితుల సమస్యలను తక్షణమే చట్టపరిధిలో పరిష్కరించాలి







**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మార్చి 10.** :సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీ సు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మా ట్లాడి, సమస్యలను వివరించి, చర్యలు చేపట్టా లని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ

విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం కార్యక్ర మాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,మార్చి 10, సోమవారం నాడు నిర్వహించారు.జిల్లా పోలీ సు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యా దులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడి యో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదా రుల సమస్యలను సంబంధిత అధికారులకు వివ రించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సా నుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరి ష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యా దుదారులకు న్యాయం చేయాలని అధికారు లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగం గా జిల్లా ఎస్పీ 37 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సం బంధించినవి 11, కుటుంబ కలహాలకు సంబం ధించినవి 3, మోసాలకు పాల్పడినట్లు 10, ఇత ర అంశాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫి ర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూ ర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేప ట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణ మే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యా దుదారుల సమస్యలను పరిష్కరించేందుకు

చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయా నికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, డిసిఆర్బి ఎస్ఐ రాజేష్ మరియు సి బ్బంది పాల్గొన్నారు.

# బీ.సీ.జనగణన,చట్ట సభల్లో రిజర్వేషన్







- క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి విజ్ఞప్తి
- బీసీల డిమాండ్స్ సాధన కోసం మార్చి 12, 13 తేదీల్లో చలో ఢిల్లీ
- విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బోగి రమణ

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, మార్చి 10** :బీసీల న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సం ఘం అధ్యక్షులు బోగి రమణ చెప్పారు. జాతీ య బి.సి. సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ బి.సి. సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బీసిల డిమాండ్స్ కోసం మార్చి 12, 13 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్ర మం చేపట్టినట్టు ప్రకటించారు. డాబాగార్డెన్స్ లోని విజేఎఫ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో చలో ఢిల్లీ పోస్టర్ ను బీసీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మా ట్లాడుతూ పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఓబీసీ లకు 50 శాతం రాజ కీయ రిజర్వేషన్ కల్పించాలని, బీసీ మహిళల కు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పెట్టాలన్నారు. కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ బీసీలకు పెద్ద పీట వేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బీసీల పట్ల వారి డిమాండ్స్ పట్ల సానుకూలంగా వున్నారన్నారు. బీసీ ఉద్యమ నేత పితాని ప్రసాద్ మాట్లాడుతూ బీసీ డిమాం డ్స్ పై న్యూఢిల్లీలో సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మార్చి 12న ఢిల్లీలోని ఆంధ్రా భవన్లో బీసీ మేధావుల రౌండ్ టేబుల్ సమావే శం, రెండో రోజున బీసీ మహిళా రిజర్వేషన్ బిల్లుపై సదస్సు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు వీటితో పాటు బీసీ జనగణన, చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీలకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి విజ్ఞప్తి చేశారు. ఏఐ సీసీ సభ్యులు జి ఎ నారాయణరావు మాట్లా డుతూ బోగి రమణ బీసీ సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నా రు. ఆర్థికాభివృద్ధి సాధించి నప్పుడే బీసీలు అభివృద్ధి సాధించినట్టు అని పేర్కొన్నారు. బీ.సీ.లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహి స్తున్నా బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నా రు.

బీసీల ఆశలు, అశయాలు అక్కడే చచ్చిపోతు న్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు.వీటికి పరిష్కా రం చూపాలన్నారు. మీడియా సమావేశం లో వావిలపల్లి శ్యామ్ సుందర్ నాయుడు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# మహిళలపై జరిగే దాడులపై ఉక్కుపాదం

- జిల్లా ఎస్పీ చొరవతో జిల్లా పోలీసులు
- 134 రోజుల్లోనే పోక్సో నిందితుడికి 25సం.ల కఠిన కారాగార శిక్ష
- న్యాయస్థానాల్లో నిరంతరం ప్రాసిక్యూషను పర్యవేక్షిస్తూ,
- నిందితులు శిక్షింపబడే విధంగా చర్యలు చేపడుతున్న పోలీసు అధికారులు
- కేసు దర్యాప్తు, త్వరితగతిన ప్రాసిక్యూషను పూర్తి చేయుటలో
- క్రియాశీలకంగా పని చేసిన అధికారులు, సిబ్బం దిని అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ విజయనగరం మార్చి 10.** :విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో అక్టోబరు 27న నమోదైన పోక్సో కేసులో నిందితుడు గంట్యాడ మండలం కొటారుబిల్లి గ్రామానికి చెందిన ముద్దాయి (31సం.లు)కి 134 రోజుల్లోనే పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కే.నాగమణి 25సం.ల కఠిన కారా గార శిక్ష మరియు రూ.10,000/-లు జరిమానా విధిస్తూ మార్చి 10న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాల యంలో మార్చి 10న నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా గంట్యాడ మండలం కొటా రుబిల్లి వద్ద అక్టోబరు 27, 2024న జరిగిన ఒక శుభ కార్యక్రమంలో పాల్గొనేందుకుగాను అనకా పల్లికి చెందిన ఫిర్యాది మరియు ఇతర కుటుం బ సభ్యులు హాజరు కాగా, నిందితుడు గంట్యా డ మండలం కొటారుబిల్లి గ్రామానికి చెందిన ముద్దాయి (31సం.లు) మూడున్నర సం.ల వయస్సు కలిగిన మైనరు బాలికను టింబరు డిపో వెనుకకు తీసుకొని వెళ్ళి, లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై మహిళా పోలీసు స్టేషనులో ఎస్ఐ ఎన్.పద్మావతి క్రైం నంబరు 90/2024 సెక్షన్స్ 65 (2) బి.ఎన్.ఎస్.మరియు సెక్షన్ 6 ఆర్/డబ్ల్యు 5 (ఎం) పోక్సో చట్టం ప్రకా రం కేసు నమోదు చేసారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయనగరం డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడి ని కొద్ది గంటల్లోనే అరెస్టు చేసి, న్యాయస్థానంలో

అభియోగ పత్రం దాఖలు చేసి, ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేప ట్టారన్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశా లతో ఈ కేసులో నిందితుడు కఠినంగా శిక్షింపబ డాలన్న ఉద్దేశ్యంతో కేసు ట్రయలు కేవలం 134 రోజుల్లోనే పూర్తి చేసారన్నారు. ఈ కేసు నమో దు ట్రయల్ నిరంతరం పర్యవేక్షిస్తూ, సకాలంలో సాక్ష్యులను న్యాయ స్థానంలో ప్రవేశపెట్టడం, పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్ట ఖజానారావు పోలీ సు వారి తరుపున వాదనలు బలంగా వినిపించ డంతో, నిందితుడు ముద్దాయి (31 సం.లు)పై నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్

జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 25సం.లు కఠిన కారాగారం, రూ.10,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలపై జరిగే నేరాల్లో నిం దితులు భయపడే విధంగా త్వరితగతిన శిక్షిం పబడే విధంగా కఠినమైన చర్యలు చేపడుతు న్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలి పారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా దర్యా ప్తు చేయుటలోను, సాక్షులను ప్రవేశ పెట్టు టలో ను క్రియాశీలకంగా పని చేసిన విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, ఎఎస్ఐ బి.శ్రీనివాసరావు, హెచ్.సి. కే.అప్పల నాయుడు,సి.ఎం.ఎస్. హెచ్ సి సిహెచ్.రామకృష్ణ, కానిస్టేబులు జి.సూరపు నాయుడు, కే.గోవింద,ఎస్.సతీష్, పి.రమేష్, కే.మాధవి లను జిల్లా ఎస్పీవకుల్ జిందల్ అభి నందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు.

# ముంచంగిపుట్టు వైసిపి విస్తృత స్థాయి సమావేశం





- ఈ నెల 12వ తేదీన జరగబోయే యువత పోరుబాట కార్యక్రమాని విజయవంతం చేయాలి.
- మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసీపీ నేతలు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి10.**

మండల కేంద్రంలో వైసిపి పార్టీ క్యాంపు కార్యాలయంలో అరకు నియోజకవర్గ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ఆదేశాలతో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి పద్మారావు అధ్యక్షతన మండల వైసిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశం ముందర ఈనెల 12వ తేదీన జరగబోయే "యువత పోరుబాట" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు చేతుల మీదుగా ఆవిష్కారించారు. ఈ సమావేశంలో మండల వైసిపి అధ్యక్షుడు పద్మారావు, పలువురు వైసిపి నేతలు మాట్లాడుతూ.. అరకు ఎమ్మెల్యే ఆదేశాలతో యువత పోరుబాట, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, జిల్లాస్థాయి హోదా కలిగిన నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నమన్నారు. మండల స్థాయి నుండి పంచాయితీ, గ్రామ స్థాయిల వరకు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, యువతకు నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులకు తల్లికి వందనం అందించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, దీనిని నిరసిస్తూ ఈనెల 12వ తారీకున మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వానికి నిద్ర లేపుతూ యువత పోరుబాటలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని, ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ అత్యవసర సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలు చర్చించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, జిల్లా ప్రధాన కార్యదర్శి వంతాల కొండల రావు, అరకు నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు కరింగ్య జయదేవ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, సర్పంచులు సిరగం నర్సింగరావు, మండి బాబురావు, ఎంపీటీసీ తమర్భ గణపతి, పార్టీ సీనియర్ నాయకులు జె.వి.వి.ఎన్ మూర్తి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త వీధి సాగు భూములకు పట్టాలు, రహదారి లేవా

35 సంవత్సరాల నుంచి సాగు సాగు భూములకు పట్టాలు లేవు

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 11:-**గ్రామాల్లో కొక్కొల్లలు గిరిజన సమస్యలు ఉన్నాయని ప్రజా చైతన్య యాత్రలు ప్రజల సమస్యలు అధ్యయనంపై ఇచ్చిన పిలుపులో భాగంగా చింతపల్లి మండలం కొత్త వీధిలో గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత 35 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న గిరిజనుల భూముల గ్రామస్తులు సిపిఎం నాయకులకు తెలియజేశారు. ప్రభుత్వాలు మారుతున్న మా భూములకు పట్టాలు ఇవ్వలేదని వారన్నారు. సుమారు గ్రామంలో 25 కుటుంబాల వారు 40 సంవత్సరాల నుంచి సిపిఎం కార్యవర్గ సభ్యులు చిన్నయ్య పడాల్ అన్నారు. భూములకు పట్టాలు తోపాటు ఆ గ్రామానికి మంజూరైన రోడ్డు కూడా ఇంతవరకు ప్రారంభించలేదని మండిపడ్డారు. కొత్తగా రేషన్ కార్డు లేని కుటుంబాలు అనేకం ఉన్నాయని కొత్తగా పెళ్లాయి కుటుంబం నుండి విడిపోయిన రేషన్ కార్డు లేవని అన్నారు. పక్క గృహాలు లేనిగిరిజనులు అందరికీ ఒక్కొక్క గృహానికి 5 లక్షలు ఇచ్చి గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పివి టీజీలకు ప్రస్తుతం ఇస్తున్న మూడు లక్షలు చాలు అని ఐదు లక్షల పెంపుదల చేయాలని అన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య కటకటలాడుతుందని వేసవికి నెలకి ముందే ఇలా ఉంటే అప్పటికి ఎలా ఉంటుందో నీటిపారుదల శాఖ అధికారులు ఆలోచించాలని అన్నారు. పోడు వ్యవసాయం చేస్తున్న పొడుగ భూము లకు మిగిలి ఉన్న పట్టాలు కూడా వెంటనే అటవీ హక్కుల చట్టం ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో మౌలిక సమస్యలతో పాటు ప్రజలు వ్యక్తిగత సమస్యలు కూడా తీవ్రతరంగా ఉన్నాయని అన్నారు. ఈనెల 25 వరకు సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పైన ప్రజా చైతన్య యాత్రలు చేస్తున్నామని 25న అన్ని మండల కార్యాలయం ముందు ప్రజల సమస్యల్ని ప్రజలతో కలిసి ధర్నాలు చేయనున్నట్లు తద్వారా ప్రభుత్వానికి తెలియజేయుచున్నాను . ఈ కార్యక్రమంలో మజ్జి రాంబాబు. చైతన్య. లక్కీ భీమరాజు. పంతల రాంబాబు. లక్కీ షర్మిల. బురిడీ సోమేశ్ కుమార్. లత సావిత్రి.మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ గ్రౌండ్ లో సువార్తమహాసభలు

చింతపల్లి పాస్టర్స్ ఫెలోషిప్, షారోన్ బృందాల పిలుపు



**అల్లూరి జిల్లా చింతపల్లి. మార్చి 10 :-** ఈనెల 11, 12, 13వ తేదీలలో చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించు దహించు అగ్ని వాగ్దాన స్వస్థత పండుగలను దైవజనులు విజయవంతం చేయాలని నిర్వాహకులు క్రిస్టఫర్. వి. క్రిస్టియన్ రాజు, ఎస్.వనరాజు, డి. హేమంత్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజమండ్రి దహించు అగ్ని మినిస్ట్రీస్ కు చెందిన డాక్టర్ థామస్, డాక్టర్ షీలా థామస్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఈ మహాసభల పండుగలో దైవజనులు తప్పక విచ్చేసి వారి సువార్త ద్వారా స్వస్థత పొందాలని అన్నారు. చింతపల్లి, గూడెం కొత్త వీధి, జి.మాడుగుల మండలాల పాస్టర్ ఫెలోషిప్, షారోన్ బృందంల సహకారంతో ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ స్వస్థత పండుగలు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ మహాసభలకు అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. దహించు అగ్ని వాగ్దాన స్వస్థత పండుగలకు చింతపల్లి, జీకే వీధి, జీ మాడుగుల మండలాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వస్థత పొందాలని నిర్వాహకులు కోరారు.

# కొండపోరంబోకు(లు) అంతా "దొర" దరా"ర్పణం







**"దొర"సైగ'తో మేల్కొన్న యంత్రాంగం కొండపోరంబోకు స్థలాలు కాపాడుతాం: తాసిల్దార్ పాల్ కిరణ్**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 10:** అక్కడ ఏముందని అది అసలే "దొరగారి"అడ్డా ఆయన చెప్పిందే "సత్యం"తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు ఉంటుంది ఆయన వ్యవహారం. మా కాలంలో అది ప్రభుత్వ స్థలమే కానీ ఇప్పుడు అది ప్రైవేట్ స్థలం మా చేతిలో ఏముంటుంది చెప్పండి మనం అడిగే ప్రశ్నలకు ఆయన ఇచ్చే సమాధానం.ధారపాలెం కాస్త ఆయన హయంలో దొర గారి పాలెం అయ్యింది. తమ్మిని బిమ్మిని చేయగల సత్తా ఆయనదే.అధికారులను శాసించగలడు ఇతర ప్రాంతాలకు బదిలీ అయినా ఆ ప్రాంతం నుండి 'దొర'పాలెం సామ్రాజ్యాన్ని శాసించగల ఘనుడు. ధారపాలెం విషయంపై చిన్నగదిలి తాసిల్దార్ పాల్ కిరణ్. స్పందిస్తూ చిన్నగదిలి మండలం దారిపాలెం లో సుమారు 3.7 ఎకరాల కొండ పోరంబోకు స్థలాలు ఉన్నాయని,భూముల రక్షణ చర్యలలో భాగంగా వాటిని 22 ఏ లో పెట్టేందుకు జిల్లా కలెక్టర్ కు నివేదించినట్లు చెప్పారు. 15/12 సర్వే నంబర్లు ఈ భూములు ఉన్నాయని ఈ భూమిలలో ఎవరైనా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారుల నుండి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చేసరికి ఉన్న స్థలం కాస్త కబ్జాదారుల చేతులలోకి చాలా వరకు వెళ్ళిపోయింది.దొరగారా మజాకా.





# పేదలకు సత్వరమే ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- గృహ నిర్మాణ సాయం రూ. 4 నుండి 5 లక్షలకు పెంచాలి...
- సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 10**:పేదలకు సత్వరమే కూటమి ప్రభుత్వం ఇల్లు స్థలాల కేటాయించడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కార్యరూపంలో తేవాలని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. చినగదిలి తహసిల్దార్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం స్థానికులు చేసుకున్న దరఖాస్తులను తాసిల్దార్ కి సోమవారం ఉదయం అయన సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ ప్రాంత పరిధిలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలకు మూడు సెంట్లు చొప్పున స్థలాలు కేటాయిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే కార్యరూపంలోకి తేవాలని కోరారు. అయితే వైసిపి ప్రభుత్వం పాలనలో అర్బన్ ప్రాంతంలో వారికి గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు కేటాయించిందని, ఇప్పుడు కూడా అలాగే జరిగితే రెండు సెంట్లు గాను మూడు సెంట్లు స్థలాలని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లు నిర్మాణం కోసం లబ్ధిదారుణకు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని కూటం ప్రభుత్వం ప్రకటించడం హర్షదాయకమైన, భవన నిర్మాణ సామాగ్రి ధరలు పెరగడం దృష్ట్యా నాలుగు లక్షలకు గాను ఐదు లక్షలు కేటాయించాలని కోరారు. కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల పాలన పూర్తి చేసుకున్నా,ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చడంలో విఫలం అయిందని, అందుకే రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో హామీలు నెరవేర్చే విషయమై ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విశాఖ చినగదిలి తాసిల్దార్ కార్యాలయం పరిధిలో 5000 మంది ఇళ్ల స్థలాలు కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ దరఖాస్తులు సమర్పించే కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య అధ్యక్షురాలు ఏ విమల, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కే రహమాన్, జి ఎస్ కె అచ్యుతరావు, కే లక్ష్మణరావు, జె డి నాయుడు, ఏ దేవుడమ్మ, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎంఏ బేగం, కే సందీప్ బి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు.





**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్.**

**పరవాడ ( పెన్ పవర్ )మార్చ్ 10**:హానర్బల్ హైకోర్టు ఆదేశాలు మేరకు పోక్సో యాక్ట్ పై స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా 11వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏ.రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం లోని నిబంధనలు, ఏ ఏ పరిస్థితుల్లో ఫోక్సో చట్టం ఉపయోగించాలి అనే అంశాలు తెలియజేశారు. ఇటీవల బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు, వాటిని ఏ విధంగా తిప్పి కొట్టాలి, చట్టం కల్పించిన ప్రయోజనాలు తదితర అంశాలను వివరించారు. ఉన్నత విద్యను అభ్యసించి విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, వసతి గృహ సంక్షేమ అధికారిని పి. సుజాత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి ఎన్టిపిసిలో ముగిసిన 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు.







**పరవాడ (పెన్ పవర్) మార్చ్ 10:** సింహాద్రి ఎన్టీపీసీలో గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్న జాతీయ భద్రతా వారోత్సవాలు సోమవారం విజయవంతంగా ముగిశాయి.. సింహాద్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మబీ జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (ఏపీ ప్రభుత్వం) శివ శంకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యాలయ భద్రత యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేయడానికి వ్యాస రచన, నినాద పోటీలు, భద్రతా క్విజ్లు తదితర అంశాలపై పాఠశాల పిల్లలు కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం వక్తృత్వంతో సహా వివిధ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో భద్రతకు సింహాద్రి ఎన్టిపిసి పెద్దపేట వేస్తుందని సమీర్ శర్మ పునరుద్ఘాటించారు. ఉద్యోగులు ప్రోటోకాల్ విధిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత కుమార్ జెనా, ఏజిఎం (భద్రత) రాజేంద్రన్ సింగ్ (డీజీఎం, ఈఎండి) ఉద్యోగులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, కాంట్రాక్ట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం మార్చి 10, పెన్ పవర్ :** మండలంలో గల వనకాబడి పంచాయతీ, వనకాబడి గ్రామానికి కూటమి ప్రభుత్వం అధికారములోకి వచ్చి తక్కువ సమయం లోనే మా డోలిమోతల కష్టాలను గుర్తించి నేటికీ రహదారి సౌకర్యం మా గ్రామానికి మోక్షం కలిగించారు.

ఈ సందర్భంగా ఆదివారం నుండి వనకాబడి గ్రామానికి రహదారి పనులు చురుకుగా జరుగుతున్నాయి .

ఈ కార్యక్రమంలో భాగంగా వనకాబడి గ్రామస్తులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మరియు మా గిరిజన మహిళ, ప్రభుత్వ విప్ %ట% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి గారు ఇచ్చిన మాట తప్పకుండా మా డోలీ మోతల కష్టాలను గుర్తించి, డోలీ మొతల కార్యక్రమం లో భాగంగా దేరువాడ నుండి మా గ్రామానికి 2.80 కిలోమీటర్లు 2 కోట్లు జాతీయ ఉపాధి హామీ నిధులతో మొదటి విడతలో రహదారి సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు.

అంతేకాకుండా మా గ్రామానికి కొన్ని సంవత్సరాలు కాలం నుండి రహదారి సౌకర్యం లేక విద్య మరియు వైద్య సదుపాయాలు సరైన టైం కి అందక, అనారోగ్యంతో బాధపడే సమయాల్లో 108 అంబులెన్స్ సదుపాయం కూడా అందరిని పరిస్థితుల్లో డోలిమొతలతో గిరిశిఖర కొండపై నుండి కిందకు దిగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అదే విధంగా మేము పండించే అటవీ ఉత్పత్తులను గిట్టుబాటు ధరలు అమ్మేందుకు, మరియు నిత్యవసర వస్తువులు తెచ్చుకునేందుకు చాలా ఇబ్బందులు పడే వాళ్ళమని అన్నారు.

అదేవిధంగా గతం లో ఎంతోమంది అధికారులకు, ప్రజాప్రతినిధులకు మేము పడుతున్న కష్టాలను దరఖాస్తు రూపంలో కొన్ని వందలసార్లు విన్నవించుకున్న ఫలితం దక్కలేదన్నారు.

ఈ నేపథ్యంలో గత ఎన్నికల ప్రచార నిమిత్తం మా గ్రామానికి మా గిరిజన మహిళ కురుపాం శాసనసభ్యురాలు తోయక. జగదీశ్వరి కాలినడకతో వచ్చి, మా యొక్క కష్టాలను స్వయంగా ఆమె పరిశీలించి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తానని మాట ఇవ్వటం జరిగిందని, అదేవిధంగా అధికారంలోకి వచ్చే కొద్ది నెలల్లోనే రహదారి సౌకర్యం కల్పించినందుకు మా గ్రామస్తులంతా కూటమి ప్రభుత్వానికి మరియు మా గిరిజన మహిళ ప్రభుత్వ విప్ %ట% కురుపాం శాసనసభ్యురాలు, తోయక.జగదీశ్వరి మేడం గారికి స్థిరకాలం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసుకుంటునాము అని అన్నారు.

ఈ కార్యక్రమానికి వనకాబడి పంచాయతీ సర్పంచ్,నిమ్మక కోస్సమ్మ, వైస్ సర్పంచ్:- పువ్వల.సత్యవతి, ఆర్. డబ్ల్యూ.ఎస్ ( ఏ. ఈ.ఈ) మురళీధర్, వర్క్ ఇన్స్పెక్టర్, ఎం.నగేష్, మాజీ ఎం.పీ.పీ లక్ష్మణరావు, నిమ్మక. సీతారాం,

. మరియు వనకాబడి గ్రామ పెద్దలు, పువ్వల గోవిందరావు, కిల్లక.సత్యనారాయణ, చిట్టిబాబు, సుబ్బారావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు,

# కూటమి ప్రభుత్వము మోసపూరిత వాగ్దానం

**వైఎస్ఆర్సిపి యువత పోరు విజయవంతం చేయండి.**

**సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత.**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 11**

:-



కూటమి ప్రభుత్వం ఎన్నికాల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, వైయస్సార్సీపి ఈనెల 12న తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతపల్లి సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియ పుష్పలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు నిరుద్యోగ భృతి 3 వేలు చెల్లిస్తామని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లిస్తామని మోసపూరితమైన హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీలను పక్కనపెట్టి అధికార అహంకారంతో అదలితిస్తుందని ఆమె దుయ్యబట్టారు. హామీల అమలకై ఈనెల 12న తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులు, విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో విద్యార్థిని, విద్యార్థులకు వసతి గృహాలను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, నాణ్యమైన విద్యను అందించడం జరిగిందన్నారు. రైతుల పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు రైతు భరోసా ప్రతి కుటుంబానికి కల్పించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రైతులకు రైతు భరోసా, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం మోసానికి తగిన గుణపాఠం చెప్పడమే తమ లక్ష్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఆమె అన్నారు.

